మాట్లాడుతున్న రైతు సంఘం నాయకులు

కాంగ్రెస్ హామీలను అమలు చేయాలి

ఖలీల్‌వాడి, జనవరి 16 : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి దేవారాం డిమాండ్ చేశారు. నగరంలోని జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పంట పెట్టుబడి సాయం కింద ఎకరానికి రూ. 15వేలు ఇవ్వాలని, రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేయాలన్నారు. జిల్లాలోని ఎన్ఎస్ఎఫ్, ఎన్సీఎస్ఎఫ్ షుగర్ ఫ్యాక్టరీలతో పాటు మెట్‌పల్లి, మెదక్ ఫ్యాక్టరీలను వెంటనే తెరిపించాలని డిమాండ్ చేశారు. పంట బీమాతోపాటు ఎర్రజొన్న క్వింటాలుకు రూ.4500, పసుపునకు రూ.15వేల చొప్పున మద్దతు ధర చెల్లించాలన్నారు. హామీలు నెరవేర్చకపోతే రైతులతో కలిసి పెద్దఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. రైతు నాయకులపై కేసులను ఎత్తివేయాలన్నారు. ఎస్.సురేశ్ అధ్యక్షత వహించిన సమావేశంలో ప్రధాన కార్యదర్శి గుమ్మల గంగాధర్, బాబన్న, రాజేందర్, రాజన్న, పుట్టి నాగన్న పాల్గొన్నారు.

ప్రవేశ దరఖాస్తుకు గడువు పొడిగింపు

ధర్పల్లి, జనవరి 16 : తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రతిభ కళాశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి ప్రవేశాలు పొందేందుకు దరఖాస్తు చేసుకునే గడువును ఈ నెల 20 వరకు పొడిగించినట్లు ధర్మారం(బీ) కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా కోఆర్డినేటర్ బి.సంగీత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 4న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని వెల్లడించారు.

5వ తరగతిలో ప్రవేశాలకు..

వివిధ గురుకుల పాఠశాలల్లో 2024-25 సంవత్సరానికి గాను 5వ తరగతిలో ప్రవేశాల కోసం ఈ నెల 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని ధర్మారం(బీ) గురుకులం ప్రిన్సిపాల్, జిల్లా కోఆర్డినేటర్ బి.సంగీత సూచించారు. ఫిబ్రవరి 11న ఉదయం 11 నుంచి ఒంటిగంట వరకు ప్రవేశ పరీక్ష ఉంటుందని ఆమె పేర్కొన్నారు.

భక్తిశ్రద్ధలతో పంచ కల్యాణం

ధర్పల్లి, జనవరి 16: సంక్రాంతి సంబురాల్లో భాగంగా మండలకేంద్రంలోని ఆర్యవైశ్యులు పంచ కల్యాణోత్సవాన్ని సోమవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. టీటీడీ కల్యాణ మండలంలో పండితుడు జగన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజల్లో ఆర్యవైశ్యులు కుటుంబ సమేతంగా పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

పంచ కల్యాణంలో పాల్గొన్న ఆర్యవైశ్యులు

ఇంటింటా 'అయోధ్య' పండుగ జరుపుకోవాలి

అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

వినాయక్‌నగర్, జనవరి 16: అయోధ్య రామాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఈ నెల 22న ఇంటింటా దీపాలు వెలిగించి వేడుకలు జరుపుకోవాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే, రామ మందిర తీర్థక్షేత్ర ట్రస్ట్ కో-కన్వీనర్ ధన్‌పాల్ సూర్యనారాయణ పిలుపునిచ్చారు. నగరంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 22న ఉదయం 6 గంటల నుంచి నగరంలోని ఖిల్లా రామాలయంలో స్వామివారికి అభిషేకం, హోమం, సీతారాముల కల్యాణం తదితర కార్యక్రమాలతోపాటు భక్తులకు అన్నదానం చేయనున్నట్లు చెప్పారు. అయోధ్య రామ మందిరం నుంచి ప్రసారమయ్యే వేడుకలను వీక్షించేందుకు ఖిల్లా ఆలయంలో ఏర్పాట్లు చేస్తామన్నారు. సాయంత్రం శంభుని గుడి వద్ద 1,500 మంది మహిళలతో దీపారాధన కార్యక్రమం నిర్వహిస్తామని వివరించారు. ఆయా కార్యక్రమాలకు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ హాజరుకావాలని ఈ సందర్భంగా ఆహ్వానించారు. సమావేశంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ స్రవంతి రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

విగ్రహాల ఏర్పాటుకు అనుమతి లేదు

డీజేలు, డ్రోన్లపై నిషేధం: సీపీ

వినాయక నగర్ జనవరి,16: నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలోని రోడ్లపై కొత్త విగ్రహాలను ఏర్పాటు చేయడానికి అనుమతి లేదని సీపీ కల్మేశ్వర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనివార్యమైతే ప్రభుత్వ అనుమతి తీసుకోవాలని పేర్కొన్నారు. సభలు, సమావేశాలతో పాటు శుభకార్యాల్లోనూ డ్రోన్లు, డీజేలపై నిషేధం ఉన్నదని, అనుమతి లేకుండా వినియోగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. షాపింగ్ మాల్స్, థియేటర్స్, హోటళ్ల వద్ద తప్పనిసరిగా సెక్యూరిటీని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ నిబంధనలు ఈ నెల 16వ తేదీ నుంచి కఠినంగా అమలు చేయాలని పోలీస్ అధికారులకు సీపీ సూచించారు.

కేంద్ర పథకాలపై అవగాహన

కోటగిరి, జనవరి 16: పొతంగల్ మండలం చేతన్‌నగర్, హెగ్డోలి గ్రామాల్లో మంగళవారం వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర నిర్వహించారు. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై మాతాశిశు సంక్షేమం, ఆరోగ్య, వ్యవసాయశాఖ, పంచాయతీ రాజ్ తదితర శాఖల ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

దవాఖాన నిర్మాణ పనుల పరిశీలన

నాయకులకు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం పరామర్శ

బీఆర్ఎస్ నాయకుడు కిశోర్‌బాబును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి

కోటగిరి, జనవరి16: మండలకేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వ దవాఖాన భవన నిర్మాణ పనులను బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి మంగళవారం పరిశీలించారు. పనుల పురోగతి వివరాలను తెలుసుకున్నారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్‌టీఆర్ విగ్రహాన్ని పరిశీలించారు.

నాయకులకు పరామర్శ..

ఇటీవల గాంధారి ఎక్స్‌రోడ్డు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మాజీ వైస్ఎంపీపీ వల్లెపల్లి శ్రీనివాసరావు, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు కొల్లూర్ కిశోర్‌బాబు, ఏఎంసీ చైర్మన్ అబ్దుల్ హమీద్, మాజీ చైర్మన్ నీరడి గంగాధర్ తీవ్ర గాయాలతో బయటపడ్డారు. విషయం తెలుసుకున్న పోచారం.. వారిని పరామర్శించారు. రోడ్డు ప్రమాదం వివరాలను తెలుసుకున్నారు. భగవంతుడి దయతోనే అందరూ క్షేమంగా బయటపడ్డారని అన్నారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్ పత్తి లక్ష్మణ్, విండో చైర్మన్ కూచి సిద్దూ, కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎజాజ్‌ఖాన్, ఏఎంసీ మాజీ చైర్మన్ నీరడి గంగాధర్, బీర్కూర్ గంగాధర్, బర్ల మధు తదితరులు ఉన్నారు.

29న అవిశ్వాస సమావేశం

ధర్పల్లి, జనవరి 16 : డిచ్‌పల్లి ఎంపీపీ, వైస్ ఎంపీపీలపై ఎంపీటీసీ సభ్యుల తీర్మానం మేరకు ఈ నెల 29న మండల పరిషత్ కార్యాలయంలో అవిశ్వాస సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో గోపీబాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో మొత్తం 17 మంది ఎంపీటీసీలకు గాను 12 మంది సంతకాలు చేసి ఆర్డీవో రాజేంద్ర ప్రసాద్‌కు అవిశ్వాస తీర్మాన పత్రం అందజేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఎంపీపీ భూమన్న, వైస్ ఎంపీపీ శ్యాంరావు బీజేపీలో కొనసాగుతున్నారు. మిగిలినవారిలో 9మంది కాంగ్రెస్‌లో చేరగా, నలుగురు బీఆర్ఎస్‌లో, మరో ఇద్దరు బీజేపీలో కొనసాగుతున్నారు. కాంగ్రెస్ ఎంపీటీసీలకు మెజారిటీ ఉండడంతో ప్రస్తుత ఎంపీపీ, వైస్ ఎంపీపీలపై అవిశ్వాసం నెగ్గే అవకాశం ఉన్నది. కాగా, ఎంపీటీసీల పదవీకాలం జూన్ 6 వరకు ఉన్నది.

చెట్టును ఢీకొని ఒకరి మృతి

వర్ని, జనవరి 16: మండలంలోని జాకోర గ్రామానికి చెందిన ఎందుగుల దత్తు (45).. ద్విచక్ర వాహనం చెట్టును ఢీకొన్న ఘటనలో మృతి చెందాడు. వర్ని నుంచి మంగళవారం జాకోరకు వెళ్తుండగా వాహనం అదుపుతప్పి పక్కన ఉన్న చెట్టును ఢీకొన్నది. ఈ ప్రమాదంలో దత్తుకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్సై కృష్ణకుమార్ తెలిపారు.

రోడ్డుపై కూలిన చెట్టు

చందూర్, జనవరి 16 : మండలకేంద్ర శివారులో ప్రధాన రోడ్డుపై ఓ చెట్టు విరిగి పడింది. నిత్యం రద్దీగా ఉండే ఈ రోడ్డుపై చెట్టు కూలినప్పుడు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.

బుల్లెట్ బైక్ చోరీ

వినాయక్‌నగర్, జనవరి 16: నగరంలోని ఎల్లమ్మగుట్ట ప్రాంతానికి చెందిన పంచరెడ్డి నవకాంత్ తన ఇంటి ఎదుట పార్క్ చేసిన బుల్లెట్ బైక్‌ను దొంగలు ఎత్తుకెళ్లారు. ఈ నెల 14న ఇద్దరు దుండగులు రాత్రి ముఖానికి ముసుగులు ధరించి వాహనాన్ని దొంగ తాళంచేవి సాయంతో చోరీ చేశారు. ఈ దృశ్యాలు కాలనీలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. ఫోర్త్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తెలిపాడు. నెలరోజుల వ్యవధిలో రెండు వాహనాలు చోరీకి గురైనట్లుగా స్థానికులు వాపోయారు.

భార్య కాపురానికి రావడంలేదని యువకుడి ఆత్మహత్య

జక్రాన్‌పల్లి, జనవరి 16 : మండలంలోని తొర్లికొండ గ్రామానికి చెందిన గొల్ల శోభన్ (32) ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేసేవాడు. కుటుంబ కలహాల కారణంగా అతని భార్య తల్లిగారింటికి వెళ్లింది. తిరిగి కాపురానికి రాకపోవడంతో మనస్తాపానికి గురై శనివారం మధ్యాహ్నం గడ్డిమందు తాగాడు. ఆయనను ముప్కాల్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించగా, చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందినట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. మృతుడి తండ్రి మోహన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని చెప్పారు.

'లొంక' ఆలయానికి సేవారథం ఏర్పాటు

సిరికొండ, జనవరి 16 : మండల కేంద్రానికి 9 కిలోమీటర్ల దూరంలో ఉన్న లొంక రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సోమవారం ప్రత్యేక పూజలతోపాటు అన్నదానం కొనసాగుతున్నది. స్వామివారి సేవలో తరించే భక్తులను మండల కేంద్రం నుంచి ఆలయానికి తరలించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారి సేవారథాన్ని ఏర్పాటుచేశారు. ఈ రథాన్ని సోమవారం ప్రారంభించారు.

మట్కా నిర్వాహకుడి అరెస్టు

వినాయక్‌నగర్, జనవరి 16: నగరంలోని ఐదో ఠాణా పరిధిలో ఉన్న ఖిల్లా చౌరస్తా, శాంతినగర్ ఏరియాలో ఆన్‌లైన్ ద్వారా మట్కా నిర్వహిస్తున్న షేక్ వసీమ్‌ను టాస్క్‌ఫోర్స్ టీమ్ అదుపులోకి తీసుకున్నది. ఏసీపీ రాజశేఖర్ రాజు ఆధ్వర్యంలో ఇన్‌స్పెక్టర్లు అంజయ్య, అజయ్‌బాబు, సిబ్బందితో కలిసి దాడిచేసి పట్టుకున్నారు. అతని వద్ద నుంచి రూ.2,520 నగదు, సెల్‌ఫోన్ స్వాధీనం చేసుకొని సంబంధిత పోలీస్ స్టేషన్‌లో వసీమ్‌ను అప్పగించారు.

19న సర్వసభ్య సమావేశం

కోటగిరి, జనవరి16: మండల సర్వసభ్య సమావేశాన్ని ఈ నెల 19న ఎంపీపీ సునీతా శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించన్నుట్లు ఎంపీడీవో మనోహర్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభిస్తామని, అన్ని శాఖల అధికారులు, సభ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

పోలీసులను ఆశ్రయించిన ప్రేమజంట

నవీపేట, జనవరి 16: ప్రేమించుకొని పెద్దలను ఎదురించి పెండ్లి చేసుకున్న తమకు రక్షణ కల్పించాలని కోరుతూ ఓ ప్రేమజంట పోలీసులను ఆశ్రయించింది. స్థానిక ఎస్సైయాదగిరిగౌడ్, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన చిక్కెల మానస(22) అదే గ్రామానికి చెందిన సాయన్నోల్ల భూమేశ్ (25) కొన్నేండ్లుగా ప్రేమించుకున్నారు. వీరి పెండ్లికి అమ్మాయి తల్లిదండ్రులు అభ్యంతరం చెప్పడంతో తొమ్మిది నెలల క్రితం పారిపోయారు. దీంతో అమ్మాయి తల్లిదండ్రులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయ గా.. మానస పై అదృశ్యం కేసు నమోదైంది. ఇరువురు పెద్దలను వ్యతిరేకించి పెండ్లి చేసుకొని, తమకు ఇరు వర్గాల నుంచి రక్షణ కల్పించాలని స్థానిక పోలీసులను ఆశ్రయించారు. ఇద్దరూ మేజర్ కావడంతో ఎవరూ అభ్యంతరం చెప్ప వద్దని, వారి దాంపత్య జీవితంలో జోక్యం చేసుకోవద్దని వారి కుటంబీకులకు నచ్చజెప్పినట్లు ఎస్సై యాదగిరిగౌడ్ తెలిపారు.

చెరువులో పడి వృద్ధుడి మృతి

నవీపేట, జనవరి 16: మతి స్థిమితం కోల్పోయి ప్రమాదవశాత్తు చెరువులో పడి ఓ వృద్ధుడు మృతి చెందినట్లు ఎస్సై యాదగిరిగౌడ్ మంగళవారం తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మహంతం గ్రామానికి చెందిన మేకల పోశెట్టి(70) కొన్ని నెలలుగా మతిస్థిమితం కోల్పోయి తిరుగుతున్నాడు. మంగళవారం గ్రామ సమీపంలోని చెరువులో కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. మృతుడు పోశెట్టికి ఇద్దరు కుమారులు, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. మృతుడికి కుమారుడు మేకల సాయిలు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

భార్యాభర్తల అదృశ్యం.. కేసు నమోదు

ఫరీద్

ఖమారీబేగం

రెంజల్, జనవరి 16 : మండల కేంద్రానికి చెందిన ఫరీద్(75), ఖమారీబేగం(70) దంపతులపై అదృశ్యం కేసునమోదు చేసినట్లు ఎస్సై పి.ఉదయ్‌కుమార్ మంగళవారం తెలిపారు. ఏపీలోని నెల్లూరు జిల్లాలో రేహమతాబాద్ దర్గాను దర్శించుకునేందుకు నెల రోజుల క్రితం భార్యాభర్తలు వెళ్లారని పేర్కొన్నారు. అక్కడి నుంచి తిరిగిరాకపోవడంతో వారి ఆచూకీ కోసం తెలిసిన వారు, బంధువుల వద్ద జాడ తెలియరాలేదని తెలిపారు. ఫరీద్ అన్న కొడుకు అమరుద్దీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

విజేత జట్టుకు ట్రోఫీని అందజేస్తున్న అతిథులు

సాలూరాలో ముగిసిన క్రికెట్ టోర్నీ

బోధన్ రూరల్, జనవరి 16: సాలూరా మండల కేంద్రంలో మూడు రోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నీ మంగళవారం ముగిసింది. విజేతగా సాలూరాకు చెందిన ఛత్రపతి శివాజీ టీం, రన్నర్‌గా పెగడపల్లి టీం నిలిచింది. విన్నర్‌కు రూ.22,222 , రన్నర్‌కు రూ.11,111లు నగదును అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బుయ్యన్ చంద్రకళ, సింగిల్‌విండో చైర్మన్ అల్లె జనార్దన్, నాయకులు బుద్ధె లక్ష్మణ్, సురేశ్, డిస్కో సాయిలు, అల్లె రమేశ్, సింగిల్‌విండో సీఈవో బస్వంత్‌రావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు బోధన్‌లో తాగునీటి సరఫరా బంద్

బోధన్, జనవరి 16: పట్టణంలో నేడు (బుధవారం) వాటర్ వర్క్స్ నుంచి కుళాయిల ద్వారా తాగునీటి సరఫరా ఉండదని మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మావతి, కమిషనర్ ఖమర్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు. అంబేద్కర్ చౌరస్తాలో తాగునీటి పైప్‌లైన్‌లో సమస్య తలెత్తిందని, దీంతో లీకేజీని అరికట్టేందుకు తాగునీటి సరఫరాను బంద్ చేస్తున్నామని పేర్కొన్నారు. మరమ్మతులు పూర్తయిన తర్వాత యథావిధిగా తాగునీటి సరఫరా ఉంటుందని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు.

సెల్‌ఫోన్ అప్పగింత

ఏర్గట్ల, జనవరి 16 : కమ్మర్‌పల్లికి చెందిన నిమ్మ ప్రియాంక తన సెల్‌ఫోన్ పోవడంతో.. పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్‌ఫోన్ గుర్తించి ఆమె కుటుంబసభ్యులకు ఎస్సై జె మశ్చేందర్‌రెడ్డి మంగళవారం అందజేశారు.

గోవుకు అంత్యక్రియలు

ఆర్మూర్,జనవరి14: పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీలో ఓ గోవు మృతిచెందగా.. విశ్వ హిందూ పరిషత్, బజరంగ్‌దళ్ సభ్యులు మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. కార్యక్రమంలో దయానంద్ గంగాచరణ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

వీడీసీ అధ్యక్షుడికి సన్మానం

కమ్మర్‌పల్లి, జనవరి 16 : మండలంలోని హాసాకొత్తూర్ వీడీసీ నూతన అధ్యక్షుడు రజనీకాంత్, సభ్యులను సోమవారం గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ ఏనుగు పద్మ, ఉపసర్పంచ్ ఏనుగు రాజేశ్వర్, పాలకవర్గ సభ్యులు ఘనంగా సన్మానించారు. గ్రామస్తులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

బాల్కొండ, జనవరి 16: మండల కేంద్రంలోని నవీన్ విద్యాకేతన్ హైస్కూల్ (2009-10) పదో తరగతి విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనం జరుపుకొన్నారు. నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకొన్నారు. ఈ సందర్భంగా తమకు చదువు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు గురుకుల విద్యార్థులు

విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు

ఆర్మూర్‌టౌన్, జనవరి16: పట్టణంలోని పిప్రి రోడ్డులో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ (అండర్-14) పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ దుర్గారెడ్డి తెలిపారు. గతేడాది నవంబర్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో విష్ణు, జశ్వంత్ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ నెల 17, 18వ తేదీల్లో ఆర్మూర్ గురుకుల పాఠశాలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను వైస్ ప్రిన్సిపాల్ సంధ్యారాణి, శ్రీధర్, వ్యాయామ ఉపాధ్యాయుడు రాజేందర్ అభినందించారు.

సిద్ధుల గుట్టపై జిల్లా జడ్జి ప్రత్యేక పూజలు

పూజలు నిర్వహిస్తున్న జిల్లా జడ్జి సునీత కుంచాల

ఆర్మూర్‌టౌన్,జనవరి16: నవనాథ్ సిద్ధుల గుట్ట శివాలయంలో నిజామాబాద్ జిల్లా జడ్జి సునీత కుంచాల, ఆర్మూర్ జూనియర్ సివిల్ జడ్జి వేముల దీప్తి, జిల్లా అదనపు డీసీపీ జయరాం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో లీగల్ సర్వీస్ అథారిటీ సూపరింటెండెంట్ పురుషోత్తం గౌడ్, ఆర్మూర్ సీఐ సురేశ్‌బాబు, సీనియర్ న్యాయవాది ఖాందేశ్ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

'రక్ష' ఆధ్వర్యంలో పేదలకు బియ్యం పంపిణీ

ఆర్మూర్‌టౌన్, జనవరి16: పట్టణంలోని జిరాయత్ నగర్‌లో ఉన్న విద్యా హైస్కూల్ ఆవరణలో రక్ష స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో అవ్వకు బువ్వ కార్యక్రమాన్ని సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఖాందేశ్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి విద్యా ప్రవీణ్ పవార్ మంగళ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా పేద వృద్ధులకు 5 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేశారు. సంస్థ సభ్యులు జిందమ్ నరహరి, గోపి పట్వారి, ఎస్.జి. శ్రీకాంత్, గోనే శ్రీధర్, ఖాందేశ్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

తట్టికోట్‌లో సాధనాశూరుల ప్రదర్శన

శక్కర్‌నగర్, జనవరి 16: బోధన్ పట్టణంలోని తట్టికోట్‌లో సంక్రాంతి సందర్భంగా పట్టణ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సాధనాశూరుల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఉదయం 8 నుంచి సుమారు మూడు గంటల పాటు వివిధ ప్రదర్శనలు ఇవ్వగా.. పట్టణవాసులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం ప్రతినిధులు గంగుల దేవీదాస్, చిలుక రాములు, కౌన్సిలర్ మాసినీ వినోద్ కుమార్ (చిన్న), బొడ్డు సురేశ్, జొర్రీగల సురేశ్, గంగుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వరంగ సంస్థ)

బాన్సువాడ శాఖ

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

M/s. లక్కీ బ్యాటరీస్ & ఇన్వర్టర్, మెయిన్ రోడ్, బాన్స్‌వాడ, యజమాని: మహమ్మద్ సలావుద్దీన్, తండ్రి యం.డి. షర్ఫొద్దీన్ నుండి సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బాన్స్‌వాడ శాఖకు బకాయి **31-01-2023** నాటికి **రూ. 10,89,661.75 (పది లక్షల ఎనభై తొమ్మిది వేల ఆరు వందల అరవై ఒక్క రూపాయల డెబ్బై అయిదు పైసలు మాత్రమే)** + వడ్డీ+ ఇతర చార్జీలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/చార్జ్ చేయబడిన, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బాన్స్‌వాడ శాఖ సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే **లాంఛనప్రాయ స్వాధీనం** చేసుకోబడిన దిగువ వివరించిన స్థిరాస్తి ''ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా'' మరియు ''అక్కడ ఏమున్నదో అదే'' ప్రాతిపదికన **14.02.2024**న విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలము గా తెలియజేయడమైనది. రిజర్వు ధర **రూ. 15,30,000/-** మరియు బయానా డిపాజిట్: **రూ. 1,53,000/-**

రుణగ్రహీత: లక్కీ బ్యాటరీస్ & ఇన్వర్టర్, యజమాని: మహమ్మద్ సలావుద్దీన్, తండ్రి యం.డి. షర్ఫొద్దీన్, మెయిన్ రోడ్, బాన్స్‌వాడ, ఇం.నం. 2-2-55/1, ఇస్లాంపురా, బాన్స్‌వాడ.

కో-అప్లిగెంట్/ హామీదారు: మహమ్మద్ నిజాముద్దీన్, తండ్రి: షర్ఫొద్దీన్, ఇస్లాంపురా, బాన్స్‌వాడ.

న్యాయోచిత తనఖాపెట్టిన ఆస్తి: మహమ్మద్ సలావుద్దీన్, తండ్రి యం.డి. షర్ఫొద్దీన్‌కు చెందిన రిజిస్ట్రేషన్ జిల్లా నిజామాబాద్ మరియు సబ్ జిల్లా బోధన్, నిజామాబాద్ జిల్లా, బోధన్ మండలం, నర్సాపూర్ గ్రామ శివారులో సర్వే నం. 833A కలిగిన భూమిలో గ్రీన్ పార్క్‌లో A బ్లాక్‌తో 225.07 చ.గజాలు/ 188.18 చ.మీటర్లు (సూపర్ బిల్టప్ ఏరియా-కార్పెట్ ఏరియా) విస్తీర్ణం, నం. 11 కలిగిన ఖాళీ ఫ్లాట్ స్థిరాస్తి.

సేల్ డీడ్ & వాల్యుయేషన్ రిపోర్ట్ ప్రకారం సరిహద్దులు: సేల్ డీడ్ ప్రకారం: ఉత్తరం: ఖాళీ ఫ్లాట్ నం. A-10, దక్షిణం: ఖాళీ ఫ్లాట్ నం. A-12, తూర్పు: ఖాళీ ఫ్లాట్ నం. 19, పడమర: 40 అడుగుల వెడల్పు రోడ్, శ్రీ మహమ్మద్ సలావుద్దీన్, తండ్రి మహమ్మద్ షర్ఫొద్దీన్ పేరున బోధన్‌లో కలదు.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తెలిసిన తాకట్టు రుణభారాలు: తెలియవు

అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్యూర్డ్ క్రెడిటార్స్ వెబ్‌సైట్ అనగా **www.unionbankofindia.co.in, http://www.ibapi.in &** సర్వీస్ ప్రొవైడర్స్ వెబ్‌సైట్ అనగా **www.mstcecommerce.com**లో ఏర్పాటు చేసిన లింక్‌ను రిఫర్ చేయండి.

తేది: 16.01.2024 అధీకృత అధికారి

ప్రదేశం: బాన్స్‌వాడ

**స్టాట్యుటరీ ఇంటరెస్ట్ (ఎన్